# కాలాగ్నిరుద్రోపనిషత్తు

– డా. పీసపాటి వేంకటనాగ నరసింహ మారుతి

**ఉపోద్ఘాతము :**

బ్రహ్మజ్ఞానులచే బ్రహ్మజ్ఞానమునకు ఉపాయముగా ఏ విభూతిరూపుడు కొనియాడబడుచూ స్వాత్మపదమును అందించే కాలాగ్ని రుద్రభగవానుని స్తుతిస్తు ఈ ఉపనిషత్తు ఆరంభమగుచున్నది. ఈ ఉపనిషత్తు భస్మత్రిపుండ్రధారణ యోగము గురించి తెలుపుచున్నది. ఈ కాలాగ్నిరుద్రోపనిషత్తునకు ఋషి సంవర్తకౌగ్ని, ఛందస్సు అనుష్టుప్, దేవత కాలాగ్నిరుద్రుడు. శ్రీ కాలాగ్ని రుద్రభగవానుని అనుగ్రహము కొరకు ధరించు భస్మత్రిపుండ్రధారణము వినియోగము.

ఒకనాడు బ్రహ్మ మానసపుత్రుడగు సనత్కుమారుడు కాలాగ్నిరుద్రభగవానునికి నమస్కరిస్తు ఈవిధంగా పరిప్రశ్నించెను. హే భగవన్! తత్త్వార్థపూరితమై విభూతిధారణకు సంబంధించిన త్రిపుండ్రధారణవిధి గురించి దయతో వివరించండి. ఆ త్రిపుండ్రధారణకు వినియోగించు ద్రవ్యము ఏది? త్రిపుండ్రధారణకు యోగ్యమైన స్థానము ఏది? ధారణ చేయుటకు ప్రమాణము ఎంత? ఎన్ని రేఖలను ధరించాలి? ధారణచేయునప్పుడు ఉచ్చరించవలసిన మంత్రములు ఏవి? వాటి శక్తి ఎటువంటిది ? దేవతామూర్తులు ఎవరు? కర్త ఎవరు? త్రిపుండ్రధారణ వలన కలుగు ప్రయోజనములు ఏమి? ఈ విషయముల గురించి నాకు సవివరముగా బోధించండి.

అంతట కాలాగ్నిరుద్రభగవానుడు నాయనా సనత్కుమారా నీ రాక మరియు నీ ప్రశ్న నాకు మిక్కిలి ఆనందమును కలుగజేయుచున్నది అని తెలుపుచూ ఈవిధముగా బోధించెను. త్రిపుండ్రమునకు ఆవు పిడకలు, గంధపుచెక్కల భస్మమును సేకరించవలెను. ఆ భస్మమును ధరించునప్పుడు 5 బ్రహ్మ మంత్రములను పఠించవలెను. అవి

1. సద్యోజాతం ప్రపద్యామి। సద్యో జాతాయ వై నమః। భవే భవే నాతి భవే భవస్వమామ్। భవోద్భావాయ నమః।
2. ఓం వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమః। శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః। కాలాయ నమః, కలవికరణాయ నమః, బలవికరణాయ నమః, బలాయ నమః బలప్రమథనాథాయ నమః, సర్వభూత దమనాయ నమో మనోన్మనాయ నమః।
3. 3.ఓం అఘోరేభ్యో అథ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః। సర్వేభ్యః సర్వశర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః।
4. ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి। తన్నో రుద్రః ప్రచోదయాత్॥
5. ఓం ఈశానం సర్వవిద్యానామ్। ఈశ్వరః సర్వభూతానామ్। బ్రహ్మాధిపతిః। బ్రహ్మణో అధిపతిః। బ్రహ్మ శివోమే అస్తు సదాశివ ఓం। ఈ 5 మంత్రములను వాటి అర్థమును భావన చేస్తూ భస్మమును తయారు చేయవలెను. విభూతిని తయారు చేయునప్పుడు అగ్నిరితి భస్మ, వాయురితి భస్మ, వ్యోమేతి భస్మ జలమితి భస్మ, స్థలమితి భస్మ అను మంత్రములతో అభిమంత్రణ చేయాలి.

"మానస్తోకే తనయే అను మంత్రమును ఉచ్చరిస్తూ భస్మమును చేతులతో రాసుకొని, మానో మహాంతమ్" అను మంత్రమును జపిస్తు జలముతో భస్మమును తడపాలి. ఈవిధముగా తడిపిన భస్మమును శిరస్సు-లలాటము-ముఖము-రొమ్ములు-ఉదరము-భుజములందు త్రిరేఖలు అడ్డముగా ధరిస్తు త్రి-ఆయుష-త్ర్యంబక-త్రిశక్తుల రూపంగా భావనచేయాలి. శాంభవము అను ఈ త్రిపుండ్రధారణవిధి 4 వేదములలోనూ బోధింపబడినది. ముముక్షువులకు సాధనదీక్షగా చెప్పబడుతోంది. ఇటువంటి శాంభవ-త్రిపుండ్రధారణ—త్రిరేఖాభస్మలేపన విధిని వ్రతముగా శ్రద్ధగా ఆచరిస్తూ ఎవరు భస్మధారణ చేయుదురో వారికి పునర్జన్మ ఉండదు.

శ్రీసనత్కుమారులు కాలాగ్నిరుద్రదేవుని త్రిపుండ్రముయొక్క పరిమాణము గురించి వివరించమని అడుగగా కాలాగ్నిరుద్రభగవానుడు త్రిపుండ్రధారణస్య త్రిధా రేఖా భవంతి. అనగా అడ్డముగా 3 రేఖలు ధరించవలెనని పలికెను. అవి

ఆలలాటాత్–నుదుట మొత్తముగాని, ఆ చక్షుషోః– కన్నుల చివరవరకుగాని, ఆమూర్ధ్నో–తలయొక్క చివరవరకుగాని, భృవోర్మధ్య తశ్చ– కనుబొమ్మల మధ్యయందుగాని త్రిపుండ్రధారణ చేయవచ్చును.

మొదటిరేఖ యజ్ఞములో ప్రథమాగ్ని అయిన గార్హపత్యాగ్నిగ, ఓంకారములోని అకారముగ, రజోగుణ సంజ్ఞగ, భూలోకమునకు ప్రతీకగ, ఆత్మయొక్క క్రియాశక్తి (పార్వతి)గా, ఋగ్వేదరూపముగ ప్రాతః కాల ఉపాసనగ. మహేశ్వరుడు దేవతగా కొనియాడబడుచున్నది.

రెండవరేఖ యజ్ఞములో దక్షిణాగ్ని రూపముగ, ఓంకార ప్రణవములో ఉకారముగ, అంతరిక్షరూపముగ, అంతరాత్మయొక్క ఇచ్ఛాశక్తి (సరస్వతి) రూపముగ, యజుర్వేదముగ, మధ్యాహ్నకాల ఉపాసనముగ, సదాశివ దేవతగ భాసించుచున్నది.

మూడవరేఖ యజ్ఞములో ఆహవనీయాఅగ్నిగ, ప్రణవములోని మకారముగ, తమోగుణ రూపముగ, దేవతాలోకముగ, పరమాత్మయొక్క జ్ఞానశక్తి(లక్ష్మీదేవి)గ, సామవేదముగ, సాయంకాల ఉపాసనగ, మహాదేవుడు దేవతగ కీర్తింపబడుచున్నది.

సనత్కుమారులు ఏ ఆశ్రమమువారు త్రిపుండ్రధారణకు అర్హులు అని కాలాగ్నిరుద్రునిని అడుగగా నాలుగు ఆశ్రమములలోని వారు త్రిపుండ్రధారణకు అర్హులే. బ్రహ్మచారి–గృహస్థ–వానప్రస్థ–యతి ఎవ్వరైననూ త్రిపుండ్రవిధి దీక్షగా నిర్వర్తించవచ్చు అని తెలిపెను. మహాపాతకములు చేసినవారు కూడా మంత్రార్థభావన పూర్వకముగా భస్మధారణ చేయుటచే పాపదృష్టిదోషములు తొలిగి పవిత్రులు కాగలరు.

అంతేకాక సర్వపుణ్యతీర్థములలో స్నానము చేసిన ఫలితమును, వేదాధ్యయన ఫలితమును, సర్వదేవతాతత్త్వము తెలుసుకొనిన ప్రయోజనమును, నిత్య రుద్రజపము చేయటచే కలుగు పరమప్రయోజనమును పొందును. త్రిపుంద్రధారణ చేయువాడు ఇహలోకములో సకలభోగములను పొంది, దేహానంతరమున శివసాయుజ్యమును పొందును. అతడు పునరావృత్తి దోషముతో కూడిన జన్మ-కర్మ-చక్రము నుండి విడివడును. ఎవరు కాలాగ్నిరుద్రోపనిషత్తు అధ్యయనము చేయుదురో వారుకూడా పూర్వోక్త ఫలితమును పొందగలరని ఈ ఉపనిషత్తులో తెలుపబడినది.

స్వస్తి

# కాలాగ్నిరుద్రోపనిషత్

శ్లో. బ్రహ్మజ్ఞానోపాయతయా యద్విభూతిః ప్రకీర్తితా ।
తమహం కాలాగ్నిరుద్రం భజతాం స్వాత్మదం భజే ॥

ఓం సహనావవతు । సహ నౌభునక్తు । సహవీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు । మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఓం అథ కాలాగ్నిరుద్రోపనిషత్ ప్రారంభః**

సంవర్తకోఽగ్నిర్ఋషిరనుష్టుప్ఛందః శ్రీకాలాగ్నిరుద్రో దేవతా ।
శ్రీకాలాగ్నిరుద్రప్రీత్యర్థే భస్మత్రిపుండ్రధారణే వినియోగః ॥

అథ కాలాగ్నిరుద్రం భగవంతం సనత్కుమారః పప్రచ్ఛ
అధీహి భగవంస్త్రిపుండ్రవిధిం సతత్త్వం కిం ద్రవ్యం కియత్స్థానం కతిప్రమాణం
కా రేఖా కే మంత్రాః కా శక్తిః కిం దైవతం కః కర్తా కిం ఫలమితి చ ।
తం హోవాచ భగవాన్కాలాగ్నిరుద్రః యద్ద్రవ్యం తదాగ్నేయం
భస్మ సద్యోజాతాదిపంచబ్రహ్మమంత్రైః పరిగృహ్యాగ్నిరితి భస్మ వాయురితి
భస్మ జలమితి భస్మ స్థలమితి భస్మ వ్యోమేతి భస్మేత్యనేనాభిమంత్ర్య
మానస్తోక ఇతి సముద్ధృత్య మా నో మహాంతమితి జలేన సంసృజ్య
త్రియాయుషమితి శిరోలలాటవక్షఃస్కంధేషు త్రియాయుషైస్త్ర్యంబకైస్త్రిశక్తిభిస్తిర్యక్తిస్రో
రేఖాః ప్రకుర్వీత వ్రతమేతచ్ఛాంభవం సర్వేషు దేవేషు వేదవాదిభిరుక్తం
భవతి తస్మాత్తత్సమాచరేన్ముముక్షుర్న పునర్భవాయ ॥ ॥ 1 ॥

అథ సనత్కుమారః పప్రచ్ఛ ప్రమాణమస్య త్రిపుండ్రధారణస్య త్రిధా రేఖా
భవత్యాలలాటాదాచక్షుషోరామూర్ధ్నోరాభ్రువోర్మధ్యతశ్చ యాస్య ప్రథమా
రేఖా సా గార్హపత్యశ్చాకారో రజోభూర్లోకః స్వాత్మా క్రియాశక్తిరృగ్వేదః
ప్రాతః సవనం మహేశ్వరో దేవతేతి యాస్య ద్వితీయా రేఖా సా
దక్షిణాగ్నిరుకారః సత్వమంతరిక్షమంతరాత్మాచేచ్ఛాశక్తిర్యజుర్వేదో
మాధ్యందినం సవనం సదాశివో దేవతేతి యాస్య తృతీయా రేఖా
సాహవనీయో మకారస్తమో ద్యౌర్లోకః పరమాత్మా జ్ఞానశక్తిః సామవేదస్తృతీయసవనం
మహాదేవో దేవతేతి ఏవం త్రిపుండ్రవిధిం భస్మనా కరోతి యో విద్వాన్బ్రహ్మచారీ
గృహీ వానప్రస్థో యతిర్వా స మహాపాతకోపపాతకేభ్యః పూతో భవతి
స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి స సర్వాన్వేదానధీతో భవతి
స సర్వాందేవాంజ్ఞాతో భవతి స సతతం సకలరుద్రమంత్రజాపీ భవతి
స సకలభోగాన్భుంక్తే దేహం త్యక్త్వా శివసాయుజ్యమేతి న
స పునరావర్తతే న స పునరావర్తత ఇత్యాహ భగవాన్కాలాగ్నిరుద్రః ॥ ॥ 2 ॥

**యస్త్వేతద్వాధీతే సోఽప్యేవమేవ భవతీత్యోం సత్యమిత్యుపనిషత్తు**

ఓం సహనావవతు । సహ నౌభునక్తు । సహవీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు । మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి కాలాగ్నిరుద్రోపనిషత్సమాప్తః**